# భాగ్యరేఖ

సాయంత్రం కావస్తోంది. ఇంకా ఎండ ఎక్కువగానే వుంది. ఆఫీసుపనితో బాగా అలసిపోయాను. వెధవపని ఎంతకీ తెమలదు. ఇంకో గంటసేపు పనిచెయ్యాలి. బద్ధకంగా ఒళ్లు విరుచుకుని, కాళ్లు చాపుకుని కుర్చీకి చేరబడ్డాను. ఆవులిస్తూ వీధిలోకి చూశాను. అంతే! తెరిచిన నోరు అలాగే వుండిపోయింది. ఆశ్చర్యం! ముసలాయనకు మతిపోలేదుకదా! అనుకున్నాను.

భోగారావుగారు తను పెంపుడు కుక్కపిల్లను పోస్టు బాక్సుకు అందేటట్టు ఎత్తిపట్టుకున్నాడు. ఆ కుక్కపిల్ల తన నోటితో పట్టుకున్న కవరుని మెల్లగా బాక్సులోకి జారవిడిచింది. వెంటనే ఆయన దాన్ని తీసుకొని వెళ్లిపోయాడు. ఆయన్ని పిలుద్దామనుకొన్నాను కాని నా కెందుకులెమ్మని వూరుకున్నాను. ఆయనతో నాకు బాగా పరిచయముంది. మా ఎదురింటివాడాయను. ఆ మాత్రం పరిచయం వుండదా? పరిచయమేమిటి స్నేహమేను! ఇంతకీ ఆయనే నాతో మొదట్లో స్నేహం కలిపాడు. రిటైరైపోయాడాయను. ఏం పనుంటుంది? ఎప్పుడూ వీధరుగుమీద కూర్చుని నేను కన్పించినప్పుడల్లా పలకరించేవాడు.

ఆయనతో వచ్చిన చిక్కేమిటంటే తక్కిన వాళ్లని మరి మాట్లాడనివ్వడు. తన గొడవే ఏకధాటిగా చెప్పుకుపోతాడు. పేపరు చదువుతున్నప్పుడుగాని నేను కన్పించానంటే...అంతే! పేపరు కిందపడేసి, కళ్లజోడు తీసేసి నన్ను ఆహ్వానిస్తాడు. నేను మొహమాటంచేత వెళ్లి ఇబ్బందిగా కూచుంటాను. ఇంకపనుందని లేచి వచ్చేసేవరకూ రాజకీయాలమీద ఒకటే లెక్చరు! ఆదివారం వచ్చిందంటే...ఆ రోజు ఆయన నన్ను వదలరంటే నమ్మండి! విశ్వనాథం, అంటే భోగారావుగారి కొడుకు, ఓరోజు అన్నాడు నాతో "మా నాన్నగారు బొత్తిగా హడావుడి చేసేస్తుంటారండీ...బొత్తిగా ఇల్లంతా బేజారెత్తించేస్తుంటేనూ...!" అతనూ నాలాగే ఏదో వుద్యోగం చేస్తున్నాడు. కాని

## కొడవంటి లీలామోహనరావు

భోగారావుగారు, తాను తాశీల్దారుపని చేసేటప్పుడు బాగా నగదు వెనకపెట్టినట్టున్నారు. అంచేత మంచి హోదాగా జరిగిపోతోంది వాళ్లకి.

ఇంతకీ నన్నాశ్చర్యపరచిన విషయం ఏమిటంటే, భోగారావుగారికి ఆ కుక్కపిల్లమీద ఎందుకంత మమకారం కలిగింది అని! మొదటినుండీ అలా మమకారం చూపినట్టైతే నాకాశ్చర్యం కలగకపోను. కాని ఆ కుక్కపిల్ల కన్పించగానే చీదరించుకొనే ఈయన ఈనాడు హఠాత్తుగా దాన్ని తనవెంట పోస్టాఫీసుకు తీసుకు వచ్చి దానిచేత పోస్టుబాక్సులో కవరు వేయించాడంటే నేనాశ్చర్యపడకుండా వుండలేకపోయాను. ఏదో తన మనవలు సరదాపడి "బేబీ" అని పిల్చుకుంటూ ఆ కుక్కపిల్లను పెంచుకున్నారే అనుకోండి. తనకెందుకులెమ్మని వూరుకోకుండా ఈయనగారు దాన్ని చూచినప్పుడల్లా చీదరించుకొని తన మనవలను తిట్టితిట్టి వదిలిపెట్టేవాడు. అలాఅని అది వీధికుక్క అనుకునేరు – పెద్ద జాతికిచెందిన విక్షేపంలాంటి బొచ్చుకుక్క! కాని అదేమిటో ఆయనకు కుక్కజాతంటేనే అసహ్యం. అటువంటి ఆయన తనవెంట ఆ కుక్కపిల్లను తీసుకువచ్చాడంటే నిజంగా ఆయనకు మతిపోయిందనే అనిపించింది.

అసలాయనకు కుక్కలంటే భయం! తను చిన్నప్పుడు ఓరోజు రోడ్డంట పకోడీ తింటూ నడుస్తున్నాడట. అప్పుడో కుక్క తనమీద కురికిందట. వెంటనే పరుగు మొదలెట్టాడట. అతనికంటే జోరుగా ఆ కుక్క పరుగెట్టి అతనిమీదకెగరసాగిందట. అప్పుడు అతను భయపడిపోయి ఆ పొట్లాం అక్కడే పడేసి పక్కకి చూడకుండా ఇంటివరకూ ఒకటే దౌడు తీశాడట. అప్పట్నుండీ కుక్కలంటే అతనికి భయమేనట. ఆ సంగతి ఆయనే చెప్పాడు. "భయం! అన్నదుంది చూశారూ...వెధవది! చిన్నప్పుడు పుట్టిందంటే పెద్దైనా వదలదండీ" అన్నాడాయన.

ఆ కుక్కపిల్లను ఆయన చీదరించుకోడానికి దాని తుంటరిచేష్టలే ముఖ్యకారణం. ఓరోజు ఆదివారం ఆలస్యంగా లేచాను. ఏడుదగ్గరవుతుంది. వీధిలో దంతధావనం చేసుకుంటున్నాను. ఆయన వాళ్ళ వీధరుగుమీద కూర్చొని, కలం సిరాలో ముంచుతూ ఏదో వుత్తరం రాసుకుంటున్నాడు. అంతలో ఆయన మనవడు వచ్చి పూరీలు తినడానికి లోపలకి రమ్మన్నాడు. ఆ వుత్తరాన్నలాగే వదిలి ఆయన లోపలికి వెళ్లాడు. కొంతసేపటికి చేతులు తువ్వాలుతో తుడుచుకుంటూ వీధిలోకి వచ్చాడు. వచ్చి చూస్తే ఏముంది! సిరా అంతా ఆ వుత్తరంమీద ఒలికిపోయి వుంది. వాళ్ళ కుక్కపిల్లమూతినిండా సిరా చేసుకునివుంది. ఆయన కోపంపట్టలేక మూల వున్న చేతికర్రను దానిమీదికి విసిరాడు. అది దెబ్బను తప్పించుకొని పారిపోయింది. ఆ కోపాన్నంతా ఆయన మనవలమీద కక్కాడు. "మనుషులు చాలారు కారని కుక్కల్నీ పిల్లుల్నీ చేర్చండ్రా!...వెధవలు! పనుల్లేవూ?...ఇక్కడివన్నీ పాడు చేస్తోంటే చూస్తూ ఊరుకున్నారేవ్రా..." అంటూ తిట్టడం మొదలుపెట్టాడాయన.

ఓరోజు ఆయన పడుకొని లేచేసరికి తన పక్కను చక్కగా పడుకున్న ఆ కుక్కపిల్ల కనిపించింది. దాంతో ఆయన వుగ్రుడైపోయాడు. "ఉండండ్రా...మీ కిది కొదువని! దీన్ని ఊరవతల వదిలి పెట్టించేస్తాను...ఏనా




నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువవగైరా హరించి. బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు. డబ్బీ రు. 3-4-0. పోస్టేజి రు. 1-1-0.
వి. ఎ. ఎ. అండ్‌కో, (ఆయుర్వేద సమాజం పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా

శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్ లిమిటెడ్, మద్రాసు-3ం

పెంచాలనుకోండి.గొలుసుకుదేనికైనాకట్టుకోరూ..." అంటూ ఒకటే గోలచేశాడు. ఆఖరుకి ఆయన అన్నంతపనీ చేసేశాడు. పిల్లలెవ్వరూ ఇంట్లో లేకపోడం చూసి ఓ బిచ్చగాడికి డబ్బులిచ్చి ఆకుక్కపిల్లను దూరంగా ఊరవతల వదిలివేయమన్నాడు. కాని అతగాడు అంతదూరం వెళ్ళి వదులుతాడా? చక్కగా డబ్బులు పుచ్చుకుని ఆ కుక్కపిల్లను వీధి మలుపులోనే వదిలేసి పోయాడు. అది ఇంటికి మళ్ళీ హాజరైంది.

ఓనాడు మంచి గమ్మత్తు జరిగింది. ఆవేళ రాత్రి అందరూ హాయిగా పడుకున్నారు. అంతట్లో వంటింట్లోంచి ఏదో శబ్దం విన్పించింది. ఏదో బాదుతున్నట్టు శబ్దం అవుతోంది. విశ్వనాథం తప్పించి అందరూ మేల్కొన్నారు. కాని ఒక్కరూ పక్కమీంచి కదలలేదు.

"దొంగలు పడినట్టున్నారు..." అంది జోగారావుగారి కోడలు భయంగా. చిన్నపిల్లలప్పటికే జోగారావుగార్ని పక్కనుచేరి రాగాలు మొదలుపెట్టారు. "ఇంకా పడుకుంటారేవండీ, దొంగలు పడితేనూ..." అని విశ్వనాథాన్ని అతని భార్య లేపేస్తోంది.

"వాణ్ణెందుకు లేపుతావ్, నేనులేనూ" అంటూ జోగారావుగారు, తనే వీరుడైనట్టు చేతికర్ర పట్టుకొని లోపలికెళ్ళాడు.

తక్కిన వాళ్ళందరూ అక్కడే కూర్చుని ఏశబ్దమైనా విన్పిస్తుందేమో అని ఊపిరి బిగబట్టి వింటున్నారు. జోగారావుగారి కేఆపదొస్తుందో అని భయపడిపోతున్నారు. అంతట్లో "కుంయ్"మనుకుంటూ వాళ్ళ కుక్కపిల్ల వీధిలోకి పరుగుతీసింది. "ఆ దొంగలు మొదట కుక్కపని పట్టేసారు. ఇంక జోగారావుగారిపని సరి!..." అని అందరు హడలిపోయారు. "పోతే పోయింది చావబాదేశాను..." అంటూ జోగారావుగారు లోపలినుండి వచ్చారు.

ఆయన ప్రాణాలతో కన్పించగానే కొంత స్థిమితపడి "ఎవర్ని?" అని అడిగారాత్రుతగా.

"ఎవరేమిటి మీ మొహం...మన కుక్కపిల్లనే..." అంటూ ఆయన మంచంమీద కూర్చున్నారు.

"ఎందుకూ?" అని అడిగిం దాయనకోడలు విస్తుపోయి.

"అది కాదమ్మా... నల్లపిల్లొచ్చింది. పాలముంతలో ఏదో వుంటుందనుకొని అందులో బుర్రదూర్చింది. బుర్ర మళ్ళీ వూడి వచ్చిందికాదు. దాంతో అది ఖంగారెత్తిపోయి వంటిల్లంతా నానా బీభత్సం చేసేసింది" అంటూ ఆయన చెప్పసాగాడు.

"ఐతే కుక్కనెందుకు కొట్టారూ.." అని అడిగాడాయన మనవడు ఆయన చెప్పిందంతా కథలా వింటూ.



మిస్టర్ వినాయకరావు

అనుపోజు వేంకటగిరిరాజా, (తెనాలి.)

"అదే నేనూ అడిగేది..." అంది ఆయన కోడలు నవ్వుతూ.

"అపండ్రా...మీ సందేహాలు,మీరునూ... ఆ పిల్లి ఇంతసందడిచేసేస్తోంటే మనకుక్కపిల్ల ఏ మాత్రమయినా తరమాలా? ... అహా.. అదేమీ లేదు. హాయిగా ఓమూలని పడుకుంది.ఇంతకీ ఆ పిల్లేమిటి చేసిందో— చూశారా? నిక్షేపంలాంటి కూజా...మొన్న మొన్ననే కదూ కొన్నానూ...దాన్ని కొస్తా ముక్కలు చేసేసింది." అని ఆయన ఆపాడు.

"ఇంతకీ ఆ పాలముంత ఊడి వచ్చిందా లేదా...?" అం దాయనకోడలు. "ఆ... వచ్చిందిలే...కాని వెధవకుక్క!...దానికి తిండితినడం, పడుకోడం తెలుసు, ఆ వెధవ పిల్లి వచ్చిందే అనుకో...దాన్ని తరమొద్దూ ..." అంటూ ఆయన కుక్కపిల్లను తిట్టడం మొదలుపెట్టాడు.

ఆ కుక్కపిల్లంటేనే అలా మండిపడే ఆయన దాన్ని తనవెంట తీసుకవచ్చేసరికి నేను వుక్కిరి బిక్కిరవ్వనూ? ఆ సంగతి ఆయన్ని అడుగుదామనుకొనే రెండుమూడు రోజులు మరచిపోయాను. అప్పట్నుంచీ ఇంకెందుకు అడగడం అని మానివేశాను. ఆ సంఘటన జరిగిన తరువాతనుండీ దాన్నాయన ప్రేమతో చూసేవాడని అనుకోకండి సుమా! ఆయన ధోరణి మట్టుకు ఎప్పటిలాగే ఉంది.

ఓరోజు వుదయం ఆయన మాయింటికి వచ్చి "రఘూ..."అని పిల్చాడు. "ఉండండి కాఫీ తాగుతున్నారు.. వస్తారు" అని శ్రీమతి సమాధానం చెప్పింది. కొంతసేపటికి నేను పైకి వచ్చాను.

"ఏమిటండీ...ఏమిటి సంగతి?" అన్నాను చిరునవ్వుతో.

"ఇవాళ మధ్యాహ్నం మాయింటికి భోజనానికి రావాలోయ్ మీరిద్దరూ" అన్నాడాయన. నేను విస్తుపోయాను.

"ఎందుకూ"? అని అడిగాను.

"అడిగారూ...భోజనానికి వచ్చినప్పుడే తెలుసుకుందురు గాన్లెండి. చాలామందిని నిన్ననే పిల్చేశాను, ఇంకా ఇద్దరిముగ్గుర్ని పిలవాలి. వస్తానుమరి..."అని ఆయన హడావిడిగా వెళ్ళిపోయాడు.

"విన్నావుకదూ..."అన్నాను శ్రీమతి వేపుచూసి నవ్వుతూ.

"కారణంలేకుండా భోజనం ఏమిటీ!" అంటూ లోపలికి వెళ్ళిపోయింది శ్రీమతి.

మధ్యాహ్నం మాతోపాటు చాలామంది వాళ్ళింటికి వచ్చారు. వాళ్ళింట్లో అడుగుపెట్టగానే ఎదురుగా జోగారావుగారు కుక్కపిల్లనెత్తుకుని మమల్నాహ్వానిస్తూ కనిపించాడు. ఆ కుక్కపిల్ల బొచ్చు తెల్లగా నిగనిగలాడుతోంది. సబ్బుతో తోమి స్నానం చేయించినట్టున్నారు. అందుకే దానికా మెరుపు? కుక్కపిల్లతో ఆయన కన్పించేసరికి నేను ఆశ్చర్యపోయాను. దానిమీదింత ఆప్యాయం ఒలకపోస్తున్నాడేమిటి చెప్మా అని అనుకున్నాను. ఇల్లంతా ఆడవాళ్ళతోటీ, మగవారితోటీ,పిల్లలతోటీ, గొప్ప హడావిడిగా వుంది.

భోజనాలయి అంతా తీరికగా కూర్చున్నాం. అప్పుడాయన ప్రారంభించాడు. "మీకు తెలుసో తెలీదో...నాకు పజిల్సు కట్టడం మహా చెడ్డ అలవాటులెండి. నాతేములో ఎన్నిమాట్లు కట్టినా ప్రైజు రాలేదు. వెధవది!...నాకు నమ్మకొకటుక్కవని మీకు తెలియనే తెలుసు కదూ...నా హోస్తవాకి రాసులేదనుకొన్నాను. ఇంట్లో అందరి పేర్లతోటీ కట్టాను. అప్పటికీ ప్రైజు రాలేదు. ఆఖరుకి విసిగిపోయాను ఈ కుక్కపిల్లఫలక ఎలాగుందో చూద్దామని, చిట్టచివరిసారిగా దాని పేర ఆ కవరును పోస్టుబాక్సులో వేయించాను. దానికే ఫస్టుప్రైజు...లక్షా యాభైవేలు వచ్చింది! అందుకే ఈహడావిడి అంతానూ..."అని చెప్పాడాయన. ఆయన అదృష్టానికి ఆశ్చర్యపోయాను. ఆకుక్కపిల్ల ఎక్కడుందా అని చుట్టూ చూశాను. దూరముగా పళ్ళెంలో పెట్టిన లడ్డూలను తింటోంది. ★